ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21-02-2026 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును ఈనెల 28 వరకు పొడిగిస్తూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా –CCI నిర్ణయం తీసుకుంది.
2. న్యూఢిల్లీలో జరుగుతున్న 'AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వంటి ప్రతిష్టాత్మక సదస్సును కాంగ్రెస్ పార్టీ అల్ప రాజకీయ నాటకాల కోసం వాడుకోవడం విచారకరమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు.
3. పేదల సొంతింటి కల ను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.
4. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్ర స్థాయి పోటీలను నిన్న రాత్రి హైదరాబాద్ లో ప్రారంభించారు.

----------------------------

**పత్తి కొనుగోళ్లు**

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును ఈనెల 28 వరకు పొడిగించాలని CCI నిర్ణయించడాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతించారు. రాష్ట్రంలోని పత్తి రైతులందరూ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని తమ పంటను విక్రయించుకోవాలని సూచించారు. పత్తి కొనుగోళ్ల గడువును పెంచాలని నాగేశ్వర రావు ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి కోరారు. మంత్రి ఆదేశాల మేరకు నిన్న వ్యవసాయ

శాఖ కార్యదర్శి, కేంద్ర జౌళి శాఖ సంయుక్త కార్యదర్శికి లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం గడువును పెంచడం పట్ల మంత్రి నాగేశ్వర రావు సంతోషం వ్యక్తం చేశారు.

**(డెస్క్)**

------------------------

**ఏఐ కాంగ్రెస్-కేటీఆర్**

న్యూఢిల్లీలో జరుగుతున్న 'AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వంటి ప్రతిష్టాత్మక సదస్సును కాంగ్రెస్ పార్టీ అల్ప రాజకీయ నాటకాల కోసం వాడుకోవడం అత్యంత విచారకరమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. అంతర్జాతీయ వేదికపై యూత్ కాంగ్రెస్ సభ్యులు చేపట్టిన నిరసనలను  సామాజిక మాధ్యమ పోస్టులో ఖండించారు. ఇటువంటి అంతర్జాతీయ వేదికలను నిరసనలకు వేదికగా మార్చుకోవడం వల్ల ప్రపంచ దేశాల ముందు మన దేశ ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, నిరసన తెలపడానికి సమయం, సందర్భం తెలియడం ముఖ్యమని హితవు పలికారు. సొంత పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తున్న తరుణంలోనే, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ విధంగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

**(డెస్క్)**

--------------------------

వేములవాడ-ఆది శ్రీనివాస్

పేదల సొంతింటి కల ను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,  ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 13వ వార్డులో ఇందిరమ్మ  ఇండ్ల  గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని

లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రద మైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

--------------------------

బీసీ రిజర్వేషన్లు- ఆర్. కృష్ణయ్య

బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ అంశంపై చిత్తశుద్ధి చూపడం లేదని రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య విమర్శించారు. ఆకాశవాణితో ఆర్. కృష్ణయ్య ప్రత్యేకంగా మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అవసరమైతే ఆమరణ దీక్షకు కూడా సిద్ధమని ప్రకటించారు.

**బైట్ - ఆర్. కృష్ణయ్య**

**GS**

-------------------------

**సీఎం కప్-వాకిటి శ్రీహరి**

గ్రామీణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని క్రీడా యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. సీఎం కప్ రెండో విడత రాష్ట్ర స్థాయి పోటీలను హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలోమంత్రి నిన్న రాత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్రీడా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంత, పట్టణ ప్రాంత విద్యార్థులు, క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా

నిర్వహించిన మండల, జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారుల్లో మొత్తం 21 వేల 500 రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

**(డెస్క్)**

-------------------------

**SLBC సొరంగం*కేటీఆర్**

నాగర్ కర్నూల్ జిల్లాలో SLBC సొరంగం కుప్పకూలి ఏడాది గడుస్తున్నా, మృత్యువాత పడ్డ కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. కనీసం అయినవారిని చివరిచూపు చూసుకునే అవకాశం కూడా లేకుండా చేసి, మృతుల కుటుంబాలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు.

**(డెస్క్)**

-----------------------------

కరీంనగర్ తిమ్మాపూర్-అవార్డు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం 96.24 శాతం స్కోరుతో 2023 జాతీయ స్థాయి అవార్డులలో దేశంలోనే రెండవ ఉత్తమ బ్లాక్‌గా నిలిచి ఆదర్శంగా నిలిచింది. మండలమంతా అభివృద్ధి పథంలో సాగి జాతీయ స్థాయిలో బెస్ట్ బ్లాక్ పురస్కారం దక్కించుకోవడంపై మండల పరిషత్ అధికారి ఎస్.ఆర్. మల్హోత్రా హర్షం వ్యక్తం చేశారు.

**(సౌండ్ బైట్ మండల పరిషత్ అధికారి ఎస్.ఆర్. మల్హోత్రా)**

**పీటీసీ - కరీంనగర్**

--------------------------

నల్లగొండ పర్యాటక అభివృద్ధి- కలెక్టర్

నల్లగొండ జిల్లాలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పర్యాటక రంగ సమీక్షలో పచ్చల ఛాయా సోమేశ్వర ఆలయం, లతీఫ్ సాబ్ గుట్ట, కాపురాల గుట్టపై రోప్‌వే ఏర్పాటు, డిండి ప్రాజెక్ట్ వద్ద బోటింగ్ విస్తరణ, ఏకేబీఆర్ అజిలాపురం జలపాతం వంటి ప్రాంతాల అభివృద్ధిపై చర్చించారు.

**(పీటీసీ, నల్లగొండ)**

-------------------------------

**కామారెడ్డి-ఎమ్మెల్యే గృహ నిర్బంధం**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అధికార కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య చెలరేగిన ఘర్షణలతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పరస్పరం చేసుకున్న అవినీతి ఆరోపణలపై చర్చకు సిద్ధం కావడంతో ఈ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు ఎమ్మెల్యేను ఆయన క్యాంప్ కార్యాలయంలోనే గృహనిర్బంధం చేయగా, పట్టణమంతా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకున్న ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగి ఘర్షణగా మారడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

**(పీటీసీ, కామారెడ్డి)**

---------------------------------

సిరిసిల్ల*చిరుత సంచారం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి శివారులో, కోనరావుపేట మండలం ధర్మారంలో చిరుత సంచరిస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓ ఆవుదూడపై దాడి చేసి హతమార్చింది. సమాచారం అందుకున్న అటవీశాఖ వేములవాడ రేంజి అధికారి ఖలీలుద్దీన్ బృందంతో కలిసి సంఘటనా

స్థలాన్ని పరిశీలించారు. రైతులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని ఖలీలుద్దీన్ సూచించారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

--------------------------

సిరిసిల్ల- ఇంటర్ -డీఎస్పీ

ఈ నెల 25 నుంచి ప్రారంభయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ,సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ యాక్టు అమలులో ఉంటుందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తలిదండ్రులు పోలీస్ శాఖకు సహ కరించి నిబంధనలు పాటించాలని కోరారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

--------------------

నిర్మల్-ఆస్తి పన్ను

నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను బకాయిలను ప్రజలు తక్షణమే చెల్లించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కోరారు. ఈ రోజు జిల్లా మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పన్నుల వసూలు కోసం నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు ప్రకటించారు.

**(పీటీసీ, నిర్మల్*)***

--------------------------------

**సూర్యాపేట-కలెక్టర్**

సూర్యాపేట జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని, చిన్నారులకు నూతన ప్రీ-స్కూల్ సిలబస్ ప్రకారం నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**(పీటీసీ, నల్లగొండ)**

----------------------------

గురుకుల పరీక్ష –ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం రేపు నిర్వహించే తెలంగాణ కామన్ ఎంట్రన్స్ టెస్ట్  కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా గురుకుల సమన్వయ అధికారి శారద తెలిపారు.

**(పీటీసీ, ఆసిఫాబాద్)**

-------------------